**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 29.07.2017.**

# న్యూ ఆర్.ఆర్.పేట హత్య కేసులో ఎనిమిది మంది నిందితుల అరెస్టు

ది.27.07.2017న మధ్యాహ్న సమయంలో న్యూ రాజరాజేశ్వరీపేటలోని ఒక టీస్టాల్ సమీపంలో ఒక వ్యక్తిని నలుగురు వ్యక్తులు కత్తులతో పొడిచి చంపిన కేసులో నిందితులైన వారిలో నలుగురు నిందితులను ఈ రోజు అనగా ది.29.07.2017న ఏలూరు రైల్వేస్టేషన్ సమీపంలో నలుగురుని అదుపులోనికి తీసుకుని విచారించి వారు ఇచ్చిన సమాచారం మేరకు జక్కంపూడి వై.యస్.ఆర్ కాలనీ సమీపంలోని మరో నలుగురు నిందితులను అదుపులోనికి తీసుకుని విచారించి వారిని అరెస్టు చేయడం జరిగింది.

వివరాల్లోకి వెళ్ళితే... నిందింతులు విజయవాడ న్యూ ఆర్.ఆర్.పేటకు చెందిన కట్లావేణుగోపాల్ అలియాస్ ఖల్‌నాయక్ (50) ఇతనిపై విజయవాడ అజిత్ సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్ తెరిచినారు. రౌడీషీట్ తెరిచినా ఇతని ఆగాడాలు తగ్గటంలేదని కొంతకాలంగా ఇతన్ని నగరం నుండి బహిష్కరించడం జరిగింది. కట్లా వేణుగోపాల్ కుటుంబం విజయవాడలోని అజిత్‌సింగ్ నగర్‌లో నివసిస్తున్నారు. వీరి ఇంటి సమీపంలో ఉండే గందసిరి వెంకటేశ్వర రావు కుటుంబం వారు కట్లా వేణుగోపాల్ కుమారుడైన సమ్ములను పాత కక్ష్యలపై కొట్టడం జరిగింది. ఈ విషయాన్ని సమ్ములు నగర బహిష్కరణలో ఉన్న తన తండ్రి కట్లా వేణుగోపాల్‌కు తెలియజేసినాడు. వెంటనే వారు ఏ విధంగానైనా తన కుమారుడిని కొట్టిన గందసిరి వెంకటేశ్వర రావును మట్టుబెట్టాలని నిర్ణయించుకున్నాడు.

ఈ క్రమంలో ది.27.07.2017న నగర బహిష్కరణలో ఉండికూడా 1) కట్లా వేణుగోపాల్ న్యూరాజరాజేశ్వరీ పేటకు వచ్చి తన భార్య అయిన 2) కట్లా లక్ష్మి (44), 3) కట్లా సమ్ములు (21), 4) కట్లా కాళి (20), 5) కట్లా తిపురా (20), 6) కట్లా జంపన్న (21) 7) వేణుగోపాల్ చిన్నకుమారుడు అయిన జువైనల్ మరియు సమ్ములు స్నేహితులైన 8) పోట్టపింజరి బాబి అలియాస్ రాజు (23), లతో కలిసి ప్రక్కా ప్రణాళిక ప్రకారం న్యూ రాజరాజేశ్వరీపేటలోని ఒక టీస్టాల్ సమీపంలో మాటువేసి హతుడు అటుగా రావడాన్ని గమనించిన కట్లా లక్ష్మి, తిపురాలు కట్లా వేణుగోపాల్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వేణుగోపాల్ బృందం వారి వెంట తెచ్చుకున్న కత్తులతో అటుగా వచ్చిన గందసిరి వెంకటేశ్వర రావును పొడిచినారు. అడ్డు వచ్చిన వెంకటేశ్వర రావు కుమారులను కూడా గాయపరిచి అక్కడ నుండి పారిపోయారు. వెంటనే సమాచారం తెలుసుకున్న పోలీసులు గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించే సమయంలో గందసిరి వెంకటేశ్వర రావు చనిపోయాడు. అతని కుమారులు ఇచ్చి రిపోర్టు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు.

హత్య కేసును ప్రత్యేకంగా తీసుకున్న నగర పోలీస్ కమీషనర్‌గారి ఆదేశాలమేరకు జాయింట్ కమిషనర్ గారు మరియు డిప్యూటీ పోలీస్ కమీషనర్ గార్ల పర్యవేక్షణలో ఏ.సి.పి. నార్త్ గారు మరియు అజిత్ సింగ్‌నగర్ పోలీసులతో కలిసి బృందాలుగా ఏర్పడి నిందితుల గురించి గాలింపు చర్యలు చేపట్టినారు. ఈ క్రమంలో ఈ రోజు అనగా ది.29.07.2017న అజిత్ సింగ్‌నగర్ పోలీసులకు రాబడిన పక్కా సమాచారం మేరకు ఏలూరు రైల్వేస్టేషన్ సమీపంలో కట్లా వేణుగోపాల్, కట్లా కాళి, కట్లా లక్ష్మి మరియు జువైనల్‌ను అదుపులోనికి తీసుకుని విచారించి వారు ఇచ్చిన సమాచారంతో జక్కంపూడి వై.యస్.ఆర్ కాలనీ సమీపంలోని వై.వి.రావు ఏస్టేట్ వద్ద మరో నలుగురైన కట్ల సోములు, కట్ల జంపన్న, కట్ల తిపుర మరియు పోట్టపింజరి బాబిలను అరెస్టు చేసి వీరి వద్ద నుండి వీరు నేరానికి ఉపయోగించిన ఆయుదాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

---xx---